జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 30, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

## నూతన జ్యువెలరీ షోరూంను ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసిన హీరోయిన్ రితిక నాయక్



7లో..




# ఎన్నికల బరిలో సర్పంచ్ అభ్యర్థులు

**-అయోమయంతో పాటు, ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి...! మారిన రాజకీయ సమీకరణాలతో ఉత్కంఠ...!**

ధారూర్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికీ,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం,రాజకీయ అనిశ్చితితో అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవైపు ఎన్నికల్లో గెలుపు కోసం లక్షలు ఖర్చు చేయాల్సిన అనివార్యత, మరోవైపు మారిన రాజకీయ సమీకరణాలు అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

**– ఎన్నికల ఖర్చు భారం,ఆస్తులు అమ్ముకునే పరిస్థితి..!**

స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగనప్పటికీ, గ్రామంలోని ప్రతిష్ట,పార్టీల మద్దతు కోసం అభ్యర్థులు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది.నియోజకవర్గ స్థాయిలో అధికారికంగా ప్రచారం చేయకపోయినా, సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాల్లో ఖర్చు తడిసి మోపెడవుతోందని ఆందోళనకు గురవుతున్నారు.

వివరాలు 9లో..

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**బండ్లగూడ జాగిర్,మైలార్దేవుపల్లిలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు**

2లో..



## శాంతి భద్రతకులకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్**

**రాజేంద్రనగర్ జోన్ నూతన డిసిపిగా యోగేష్ గౌతమ్ బాధ్యతలు స్వీకరణ**

4లో..



## బతుకమ్మ వేడుకలకు హాజరైన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**-అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు**

**-గాయత్రీ నగర్ లో ఘనంగా వేడుకలు**

9లో..



# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి
## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
## బండ్లగూడ జాగిర్, మైలార్దేవుపల్లిలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు
## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో, రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన దుర్గామాతకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దసరా పండుగను రాష్ట్ర పండుగ ప్రకటించి ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. నవరాత్రులలో దుర్గామాత అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగేలా అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, హరీష్ గౌడ్, ధనుంజయ్, సోమ శ్రీనివాస్ గుప్తా, ప్రేమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం

## - కార్పొరేటర్ వి జగదీశ్వర్ గౌడ్, వి పూజిత గౌడ్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంప్రదాయ పండుగల్లో బతుకమ్మ సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో నాయకులు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో చైర్మన్ మెట్టు సాయి కుమార్, చైర్మన్ జెరిపేటి జైపాల్, స్థానిక కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్, టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, నియోజకవర్గం నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, నాయకులతో కలిసి పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే పండుగల్లో ఒకటైన బతుకమ్మ పండుగ మనందరికీ గర్వకారణం. ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండుగ, స్త్రీ శక్తికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.. బతుకమ్మ అనేది కేవలం పూలతో చేసిన అలంకారం మాత్రమే కాదుమన భూమాతకు, ప్రకృతికి, స్త్రీత్వానికి నివాళి. వనమూలికలతో నిండిన ఈ పూల గుట్టలో ఆరోగ్యానికి, శుభసంపదకు, సౌభాగ్యానికి సంకేతాలు దాగి ఉంటాయని అన్నారు. మన తెలంగాణ ఆడపడుచులు, అమ్మాయిలు అన్నీ కలసి, చేతులు కలిపి బతుకమ్మ చుట్టూ వలయం వేసి పాడే పాటలు, ఆడే ఆటలు కేవలం వినోదం కాదుఅవి మన సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని, ఈ పండుగలో మనం అందరం ఒకటే కుటుంబం, ఒకటే సమాజం అన్న భావనతో ముందుకు సాగుతామని అన్నారు. ఇలాంటి పండుగలు మనకు, సంస్కృతి, సాంప్రదాయాలకు, సోదరభావంను గుర్తు చేస్తాయని, మన భవిష్యత్తు తరాలకు కూడా ఈ పండుగ ఆత్మను చేరవేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వీరమల్ల వీరేందర్ గౌడ్, డిసిసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి, ఎ-బ్లాక్ మహిళా అధ్యక్షురాలు వుయ్యూరు శ్రీదేవి, శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, నాయకురాళ్ళు, యూత్ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిమాన్వితమైన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కష్టాలు తొలగిపోతాయి

## కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** దుర్గామాత అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఎలాంటి కష్టాలైనా తొలగిపోతాయని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజలకు కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఇంద్రానగర్ భవాని సేవా సమితి అనిల్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కమిటీ సభ్యులు భవాని ప్రసాద్, రాఘవేంద్ర, వంశీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి అవార్డులు గెలిచిన టెంపెస్ట్



**జూబ్లీహిల్స్, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి) :** ప్రముఖ స్వతంత్ర క్రియేటివ్ ఏజెన్సీలలో ఒకటిగా నిలిచింది టెంపెస్ట్ అడ్వర్టైజింగ్. కేవలం రెండు వారాలలో జాతీయ స్థాయిలో వరుసగా పురస్కారాలను గెలుచుకుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం, ప్రతిష్టాత్మకమైన మడ్డీస్ 2025 అవార్డ్స్‌లో తమ ప్రభావవంతమైన 'ఫాస్ట్ ఫ్యాషన్' ప్రచారానికి సిల్వర్ గెలుచుకున్న టెంపెస్ట్, ఇప్పుడు పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి చాణక్య అవార్డ్స్ 2025లో అడ్వర్టైజింగ్ ఏజెన్సీ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైందన్నారు. ఇది, ఒక ఉన్నతమైన లక్ష్యంతో కూడిన క్రియేటివిటీ ప్రయాణంలో టెంపెస్ట్‌కు ఒక గొప్ప గుర్తింపుగా నిలిచిందన్నారు. ఈ ప్రధాన పురస్కారంతో పాటు, టెంపెస్ట్ ఇవాళ జరిగిన పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అవార్డ్స్ 2025లో వివిధ విభాగాలలో 1 గోల్డ్ మరియు 4 సిల్వర్ అవార్డులను కూడా గెలుచుకుందన్నారు.

# అమ్మవారి కృప కటాక్షాలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి

## మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
## మైలార్దేవుపల్లి డివిజన్‌లో దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** అమ్మవారి కృప కటాక్షాలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని బాంబే కాలనీలో తోపాటు కాలనీలో దుర్గామాత అమ్మవారి మండపాలలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని 8వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణ రూపంలో అమ్మవారిని దర్శించుకుని చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి వారికి పాఠ్యపుస్తకాలు, పలకలు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సందర్భంగా ప్రజలందరికీ దేవి శరన్నవరాత్రి మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ పండుకొని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి. సోమవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ యువ నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పాల్గొన్నారు.



# దుర్గాదేవి కృప కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** దుర్గామాత అమ్మవారి కృప కటాక్షంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అమ్మవారిని వేడుకున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం,ఫతేనగర్ డివిజన్ ఆర్య వైశ్య సంఘం, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ట్రస్ట్ కమిటీ నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శ్రీ సరస్వతి దేవి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి చైర్మన్ రామయోగి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కమిటీ సభ్యులు, వై శ్యా సంఘం అధ్యక్షులు దిలీప్ గుప్తా, నాగేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, బిక్షపతి, పుల్లయ్య గుప్తా, కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ లో ఘనంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు

### ఆత్మీయంగా విజయదశమి ఉత్సవం



**బాలానగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కీలక పాత్ర పోషిస్తోంది అని మరసనపల్లి కళ్ళి నవీన్ అన్నారు. ఇందులో పాలుపంచుకుంటున్న స్వయం సేవకులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ బాలానగర్ బస్తీ లో ఏర్పాటు చేసిన విజయదశమి ఉత్సవం, ఆదివారం సాయంత్రం ఆత్మీయ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయం సేవకులు పాల్గొన్నారు. సంఘ కార్య శతాబ్ది ఉత్సవంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. పూర్తి గణవేష్ తో (యూని ఫామ్) వచ్చిన స్వయం సేవకులతో ప్రాంగణం కళకళలాడింది. కాలనీలోని స్థానికులు, కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల సభ్యులు, కాలనీ అసోసియేషన్ల సభ్యులు, దుర్గామాత మండప నిర్వాహకులు, టెంపుల్ కమిటీ సభ్యులు, గణేష్ మండప నిర్వాహకులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటారు. విజయదశమి స్ఫూర్తిని బాలానగర్ బస్తి వాసులు కుటుంబంతో సహా పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ సంభాగ్ ప్రచార ప్రముఖ్ మరసన పల్లి కల్లి నవీన్ హాజరయ్యారు. 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలుగా సమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటున్నది అని సోదాహరణంగా వివరించారు. పంచపరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకుని రావచ్చని ఆయన సూచించారు. గత 15 రోజులుగా ఈ కార్యక్రమం కోసం పనిచేసిన కార్యకర్తలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర సహ కార్యవాహ సలగల రాజేంద్రప్రసాద్, బస్తీ ప్రముఖ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతకులకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్
### రాజేంద్రనగర్ జోన్ నూతన డిసిపిగా యోగేష్ గౌతమ్ బాధ్యతలు స్వీకరణ







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** శాంతి భద్రతకులకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రాజేంద్రనగర్ జోన్ డిసిపి యోగేష్ గౌతమ్ హెచ్చరించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఐపీఎస్ ల బదిలీలో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రాజేంద్రనగర్ జోన్ డిసిపిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డిసిపి చింతమనేని శ్రీనివాస్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో నూతన డిసిపిగా యోగేష్ గౌతమ్ ఐపీఎస్, సోమవారం రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో డిసిపి చింతమనేని శ్రీనివాస్ నుండి నూతన డిసిపిగా యోగేష్ గౌతమ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎవరు రాజీ పడొదని, అసాంఘిక శక్తుల పట్ల పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారి పట్ల పోలీసులు అధికారులు సిద్ధప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ కేఎస్ రావు,రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో రెడ్డి,మైలార్దేవుపల్లి సిఐ నరేందర్, అత్తాపూర్ సిఐ వెంకటేశ్వరరావు, శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజేంద్రనగర్ డీసీపీగా విధులు నిర్వహించి బదిలీ అయిన డిసిపి చింతమనేని శ్రీనివాస్ కు రాజేంద్రనగర్ నూతన డిసిపి యోగేష్ గౌతమ్ తో పాటు పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత విషయంలో ఎక్కడ రాజపడే ప్రసక్తి లేదని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో రూ. 60.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, కాలనీ వాసులతో కలసి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆదిత్య నగర్ హైటెన్షన్ లైన్ సి సి రోడ్ పనులు మొదలు పెట్టామని, విజయదశమి సెలవులలో ట్రాఫిక్ తక్కువ ఉండటం వలన త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులతో కలసి పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు.



అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిని కాపాడే అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ



### - దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు
### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు ఉత్సవ కమిటీ ఆహ్వానాల మేరకు భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగల దేవాలయంలో పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సత్యం శ్రీరంగం చేతులమీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్ప కుండా మంచి జరుగుతుందని, ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు అని అన్నారు. ఎక్కడైతే బోగముంటుందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ బోగముండదు కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయి అన్నారు. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధైర్యం పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, మహేష్, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, ఈవో సతీష్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, తిరుపతయ్య, రవి ముదిరాజ్, అంజిరెడ్డి, యూగేందర్, సత్యం యాదవ్, పవన్, జిబిన్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

## - పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశం



**చేవెళ్ల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. బతుకమ్మ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాలలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం పాల్గొన్నారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి కార్యాలయంలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ...పూలను పూజించే సంస్కృతి తెలంగాణ సొంతమని తెలిపారు. అనంతరం వెంకటేశ్వర స్వామి పుష్కరినిలో బతుకమ్మలను నిమర్జనం చేశారు. అలాగే బతుకమ్మ ఉత్సవాల కొరకు పుష్కరిని వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని కమిషనర్ తెలిపారు. ఇందులో మున్సిపల్ సిబ్బంది మెస్మా సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.



# బీజేవైఎం నూతన అధ్యక్షునికి సన్మానం

## - సన్మానించిన మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి

**చేవెళ్ల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులుగా నియామకమై సోమవారం బాధ్యతలు చేపడుతున్న గణేష్ కుండే ను చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేవైఎం అధ్యక్షునిగా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గణేష్ కుండే నియమించడం హర్షనీయమన్నారు. తెలంగాణలో యువతను బిజెపి పట్ల ఆకర్షించి పార్టీ బలోపేతానికి నూతన అధ్యక్షుని నాయకత్వం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు యువతను ప్రోత్సహించే నాయకత్వం గణేష్ కుండే దని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బిజెపికి మరింత శక్తినిచ్చే విధంగా ఆయన కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, ధనుష్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాదాపూర్ శిల్పారామములో బతుకమ్మ దసరా ఉత్సవాలు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామంల నవరాత్రి, బతుకమ్మ %డ% దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా వీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్ల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు. సోమవారం సంక్సృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన వైష్ణవి నాట్యశాల గురువు మిథున్ శ్యామ్ దీపక్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో గజవదాన బేడువే,అఖిలాండేశ్వరి, రంజని మాల,అమ్మ ఆనంద దాయిని,అయిగిరినందిని, అష్టలక్ష్మి మొదలైన అంశాలను అనన్య, లక్షిత, నమ్రత, ప్రిష్ణ, పర్ణిక, పూర్వీక, శాన్వి, స్వతిక, శ్రీజ,తపస్య, సహన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. రేపటినుండి సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారు శ్పొన్సొర్ చేసిన తెలంగాణ, మహారాష్ట్ర,జమ్మూ, పంజాబ్, చత్తీస్గర్ద్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల జానపద నృత్యాలు ఏర్పాటుచేయడం జరిగాయి.



## ఘనంగా మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు

**మొయినాబాద్ , సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చిన మహిళలు ఆడిపాడి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో జమీలుద్దీన్, అధికారులు వెంకటేశ్వర్ రెడ్డి, అశోక్, సుదర్శన్, సంధ్యారాణి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుక సంబరాలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిక అని పుప్పాల పుష్పనీల అన్నారు. సోమవారం సిద్దిపేట నియోజకవర్గం, నర్మెట్ట గ్రామం మున్నూరు కాపు సంఘంలో ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం వారు మాట్లాడుతూ తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని అన్నారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పా టనాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం పద్మ, ఖాతా లక్ష్మీ, పుప్పాల రజిత, ఆకుల భారతి, పత్యం రాణి, వెలగల భాగ్యలక్ష్మి, పుప్పాల స్వరూప, రామ రెడ్డి, గండ్లా పద్మ ,అశ్విని,అన్నపూర్ణ, జ్యోతి, మన్నెవ్వ,రేఖ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీలో జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు సందర్భంగా ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అలంకారంతో వేద పండితులు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు రేపు దుర్గాదేవిగా దర్శించి ఉన్నారని అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం అందరి మీద ఉండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హెూమము మరియు అన్న ప్రసాద కార్యక్రమం తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మరియు లింగాల దశరథ్ గౌడ్ మరియు ముద్దగొని మనీష్ గౌడ్ చీర శ్రీనివాస్ గోపాల్ ముదిరాజ్ ఊరుకొండ రమాదేవి అమలా ముదిరాజ్ మరియు దుర్గా నగర్ కాలనీ డిఫెన్స్ కాలనీ లక్ష్మీ గణేష్ నగర్ కాలనీ కర్మన్ ఘాట్ శుభోదయం కాలనీ మరియు మహిళా భక్తులు మరియు జై భవాని ఉత్సవ్ కమిటీ సభ్యులు రంజిత్ గుప్తా భావేష్ కుమార్ అర్జున్ వంశీ మనోహర్ శేఖర్ రెడ్డ గోలు వాసు చైతన్య రెడ్డి దీపక్ ముదిరాజ్ మొదలగువారు పాల్గొన్నారు

## కొమిరిశెట్టి సాయిబాబా ను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** రెండో దశ మెట్రో రద్దు చేసినందుకు నిరసనగా రెండో దశ మెట్రో శిలా ఫలకం వద్ద భారీగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అందుకు గాను సాయిబాబా ని అరెస్ట్ చేసిన పోలీస్ డిపార్ట్మెంట్. అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ.. మా ముఖ్యమంత్రి కేసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నో ఆశలతో ఐటీ కారిడర్ నుండి మా ప్రాంతం ద్వారా శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు సౌకర్యాన్ని కల్పించారు దీని ద్వారా అనేక ప్రాంతాలకు మా ప్రాంతానికి మెట్రో ద్వారా ప్రయాణం సులభంగా మారుతుంది అని ఆశ పడ్డాము. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జి సిటీ నుండి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నీయోపోలీస్ వరకు మాత్రమే ప్రత్తిపాదించడం విడ్డురం. అదే ఎయిర్పోర్ట్ కు సౌకర్యం కల్పించాలని నిరసన తెలియజేస్తూన్నాము. మళ్ళీ వచ్చేది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్ లోనే మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేలా చేస్తాం. ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** పూలనే పూజించే బతుకమ్మ పండుగను రాజేంద్రనగర్ లోని ఆడపడుచులు. చిన్నా పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాలనీలు మారుమోగాయి. సోమవారం తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గునుగు, తంగేడు, తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం కాలనీల్లోని కూడళ్లలోకి తీసుకొచ్చి బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం రాజేంద్రనగర్ లోని పత్తి కుంట, పల్లె చెరువు, పెద్ద తాళ్లకుంట, జిహెచ్ఎంసి వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బేబీ పాండ్ లలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## ప్రెస్ క్లబ్ లో జమ్మి మొక్కను నాటిన కమిటీ సభ్యులు



హైదరాబాద్ ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమం లో భాగంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జమ్మి చెట్టు మొక్కలను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సోమవారం నాటారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేణు గోపాల నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లును తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం గుర్తించింది. అయితే అనేక కారణాలతో అంతరించిపోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో ఉండేలా.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి చెట్టు %– % గుడిగుడికో జమ్మి చెట్టు నినాదాన్ని జోగినపల్లి సంతోష్ కుమార్ తీసుకున్నందుకు అందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ట్రెజరర్ రాజేష్, సభ్యులు వర్దేల్లి బాపురావుతో పాటు %దీ=ా% రాష్ట్ర నాయకులు, హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, ప్రెస్ క్లబ్ మేనేజర్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్లు గీత రక్షణకు, గౌడ సంఘంకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలి

**- కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్.**

**- జిల్లా అధ్యక్షులు తాళ్ల శ్రీశైలం గౌడ్**



**మొయినాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ) :** కల్లు గీత రక్షణకు, గౌడ సంఘంకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్నగౌడ్ అన్నారు. మొయినాబాద్ లో సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన గౌడ్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని,గీత వృత్తిపై లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కల్లుగీత వృత్తి రక్షణకు, గౌడ సంక్షేమానికి ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెజార్టీ టి ఎఫ్ టి లైసెన్సు దారులు అనుమతి ఉంటే తక్షణమే కల్లుగీత సొసైటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చెట్ల మీదనుండి పడి మరణించిన, శాశ్వతవికలాంగులైన వారికి పదిలక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశమోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాక్షులు చేగూరి రామకృష్ణ గౌడ్ , తదితర గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నూతన జ్యువెలరీ షోరూంను ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసిన హీరోయిన్ రితిక నాయక్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీ లో మిరాయ్ సినిమా హీరోయిన్ రితిక నాయక్ సందడి చేశారు. నేడు మీ మా జ్యువెలరీ కి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి షోరూంను కెపిహెచ్బి కాలనీ లోని 3వ ఫేజ్ లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశం తాకుతున్న వేల వినియోగదారులకు అందుబాటులో ఉండేలా డిజైన్ల ఉన్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 2 షో రూమ్స్ ఉండగా తెలంగాణ మొదటి షో రూమ్ ను నెలకొల్పామని నిర్వాహకులు మీ మా సుధాకర్ వెల్లడించారు. సరసమైన ధరలో వివిధ రకాల డిజైన్లతో ప్రతి ఒక్కరికి నచ్చేలా కష్టం ఇది కూడా చేస్తామని అన్నారు. తమ ప్రత్యేకత వచ్చి రాగి తో ఆభరణాలు తయారు చేసి వాటి మీద 24 క్యారెట్స్ గోల్డ్ షీట్ తో తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. రెండు గ్రాముల నుండి బంగారు ఆభరణాలు ప్రారంభించి వినియోగదారులకు అవసరమైన విధంగా అన్ని రకాలుగా తయారు చేస్తామని తెలిపారు. బయట 100 గ్రాముల తో తయారు చేసే ఆభరణాలు తో పోలిస్తే మా దగ్గర 10 గ్రామాలు చేసి ఇస్తాం అన్నారు. వాటి నాణ్యత, నిర్వహణ కూడా సులభం అని 4 తరాలు అయిన కూడా అలానే ఉంటాయి అని వాటికి మా భరోసా అని వెల్లడించారు.

# ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేయాలి

## - బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి



**చేవెళ్ల సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చెయ్యరాదు అనే నిబంధనను ఎత్తివేయాలని చేవెళ్ల బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి లకు ముగ్గురు పిల్లల నిబంధనను పరిమితం చేయడం వలన గ్రామీణ ప్రాంతాలలో హిందూ సమాజానికి తీరనీ అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1995 నుండి అమలులోకి వచ్చిన నిబంధన వల్ల అనేక మంది అర్హులైన అభ్యర్థులు ఎన్నికలు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిగా విరుద్ధమని అన్నారు. ఈ నిబంధనను కొనసాగించాలంటే అది స్థానిక ఎన్నికలకు మాత్రమే కాకుండా ఎమ్మెల్సీ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇటీవలే మంత్రి సీతక్క ఈ నిబంధనలను రద్దు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిబంధనలను ఇప్పటికే రద్దు చేసిన విషయం తెలిసింది అని అందువల్ల తెలంగాణ ప్రభుత్వం వెంటనే ముగ్గురు పిల్లల నిబంధనను పునరాలోచన చేసి రద్దు చేయాలి. లేకపోతే అన్ని రకాల ఎన్నికలకు ఒకే విధంగా వర్తింపచేయాలని కోరారు.

# సొంత ఇంటి కల ప్రతి పేద కుటుంబానికి ఒక వరం

- డబుల్ బెడ్రూం ద్వారా అది సాకారం
- - లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలు అందజేత.
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.
- - చేవెళ్ల ఆర్డిఓ చిత్రకళ
- - రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగుబంటి మధుసూదన్ రెడ్డి





**మొయినాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** సొంత గృహం ప్రతి పేద కుటుంబానికి హక్కు అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ సమీపంలో నూతనంగా నిర్మించిన 36 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను శాసనసభ్యులు కాలె యాదయ్య , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో చంద్రకళతో కలసి ప్రారంభించి, లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ...ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని, ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి గనాయకత్వంలో పేదలకు ఉచితంగా ఇళ్లు అందజేయడం జరుగుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల, ఆ కలను సాకారం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గౌతమ్ కుమార్, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, టి పి సి సి సభ్యులు షాబాద్ దర్శన్, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తారా నగర్ తుల్జా భవాని అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** తారా నగర్ తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎనిమిదో రోజు సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారుదర్శనమిచ్చారు. తుల్జా భవాని అమ్మవారి ఆల యములో భక్తులు నోట్ పుస్తకాలు పెన్నులు పలుకలు విద్యార్థులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాడుగుల ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ... అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయ౹న అమ్మవారిని కోరుకున్నారు. ఉదయం 6 గంటల నుండి అమ్మవారి దర్శనానికి ప్రజలు తరలివచ్చారు. భక్తులు నూట ఎనిమిది ప్రదర్శనలు చేసి తీర్థప్రసాదములు స్వీకరించారు.



# రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అరెస్ట్ అక్రమం

**బిజెఎంసి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాము యాదవ్**

**శాంతియుతంగా పాలాభిషేకం చేయడానికి వెలితే అక్రమ అరెస్టులు చేయడం దారుణం**

**-శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు కొలన్ ప్రదీప్ రెడ్డి**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అరెస్ట్ అక్రమం అని బండగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాము యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు కొలన్ ప్రదీప్ రెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ వరకు రెండో దశ మెట్రో శంకుస్థాపన చేసిన కేసీఆర్. ఎంతో ముందు చూపుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని మైండ్ స్పేస్ రాయదుర్గం నుంచి గచ్చిబౌలి పోలీస్ అకాడమీ రాజేంద్రనగర్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ వరకు మెట్రో లైన్ ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రాంతం త్వరగా అభివృద్ధి చెందుతుందని కెసిఆర్ మెట్రోనిర్మానం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. నేటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండో దశ మెట్రోని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడంతో ధ్వంసమైన శిలాఫలకం దీనికి నిరసనగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పిలుపు మేరకు శిలాఫలకానికి పాలాభిషేకం చేసి నిరసన తెలియజేయాలని అదేవిధంగా మెట్రో నిర్మాణం చేపట్టాలని కెసిఆర్ వేసిన శిలాఫలకానికి పాలాభిషేకం చేయాలని ఉద్దేశంతో కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శాంతియుతంగా కార్యక్రమం నిర్వహించడానికి వెళితే అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపుగా రెండు సంవత్సరం కావస్తుందని అన్ని వర్గాల ప్రజలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎవరూ సంతోషంగా లేరని అన్నారు. ఆరు గ్యారంటీలు హామీలు ఇచ్చి ప్రజలకు ఆశ చూపించి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిందని అన్నారు. రెండో దశ మెట్రో రైల్ పనులను తిరిగి ప్రారంభించాలని లేని పక్షంలో కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధిధాత్రి ఆలయంలో చిన్నారులకు బుక్స్ పంపిణీ.



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** దసరా నవరాత్రి వేడుకల్లో భాగంగా పలు బస్తీలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా న్యూ బోయినపల్లి బాపూజీనగర్, కంసారి బజార్, సంజీవయ్య నగర్, చిన్నతోకట్ట ఆలయాలతో పాటు కడక్ పుర సిద్ధిదాత్రి ఆలయంలో సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవార్లను దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా సిద్ధిదాత్రి ఆలయంలో పలువురు చిన్నారులకు బుక్స్ పంపిణి చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి శుభం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుకుమార్ గౌడ్, రామరావు, శ్రీకాంత్, శశి, సాయిబాబా యాదవ్, కరణ్ సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి అనుగ్రహం..తనీష్ కు ఇంజనీర్ ఉద్యోగం

**- దేవాలయ అభివృద్ధికి మొదటి నెల వేతనం అందజేత**



**యాచారం, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా కొలువు సాధించిన తనీష్ నందివనపర్తి జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి మొక్కు చెల్లించుకున్నాడు. కొలువుల కల్పవల్లిగా విలసిల్లుతున్న చదువులతల్లి అనుగ్రహంతో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం పొందిన యాచారంకు చెందిన పూరే సాయి తనీష్.. కుటుంబ సభ్యులతో కలిసి తన మొదటి నెల వేతనాన్ని రూ. 2,91,699 లు ఆలయ అభివృద్ధి కోసం సేవా సమితి సభ్యులకు అందజేశారు. యుఎస్ఎలో ఎమ్మెస్ పూర్తయ్యాక ఉద్యోగం సిద్ధించాలని అమ్మవారి అనుగ్రహాన్ని కోరానని తద్వారా అమ్మవారి అనుగ్రహంతో వెంటనే కోరుకున్న ఉద్యోగం పొందానని నితీష్ చెప్పారు. మొదటి నెల వేతనాన్ని దేవాలయ అభివృద్ధికి అందించాలని సంకల్పించుకొని తల్లిదండ్రుల ద్వారా అమ్మవారి మొక్కు తీర్చుకుంటూ వేతనం హృదయపూర్వకంగా అందజేశామని చెప్పారు. వేతనం సమర్పించిన సాయి తనీష్ కు జ్ఞానసరస్వతి సంస్థాన్ సభ్యులు అభినందించారు. సాయి నితీష్ తన జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

# యెన్కెపల్లి ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

**అమ్మవారి కృప కటాక్షాలతో గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి**

**గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది**

**ఎల్ ఐ సి రామచందర్ రెడ్డి అన్నారు**



**మొయినాబాద్ , సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ యెన్కెపల్లి వార్డులో గవర్నమెంట్ స్కూల్ దగ్గర మైసమ్మ దేవాలయం ఆవరణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తి భావంతో ఆధ్యాత్మిక వాతావరణం లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు, ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతి దేవి , రెండవ రోజు గాయత్రి దేవి. అన్నపూర్ణ దేవి, శ్రీ కాత్యాయినీ దేవి, మహా లక్ష్మీదేవి, లలిత త్రిపుర సుందరి దేవి, మహా చండిదేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిసాసురవమర్దిని దేవి. రాజరాజేశ్వరి దేవిగా ప్రతి రోజు అమ్మవారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# చేవెళ్లలో ఘనంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

**చేవెళ్ల సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు చేవెళ్ల మండలంలో ఘనంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని రచ్చబండ వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మ వారికి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రివేళలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు అమ్మవారికి భక్తులు, మహిళలు, యువకులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళలు, గ్రామస్థులు బతుకమ్మ. సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించారు. గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున హజరై కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు







# నిబంధనలకు విరుద్ధంగా పశువుల తరలింపు

**యాచారం, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** అనుమతులు లేకుండానే పశువుల్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ నందీశ్వర్ రెడ్డి సోమవారం తెలిపిన వివరాల మేరకు ఈ నెల 28న రాత్రి గడ్డమల్లయ్య గూడ వద్ద పోలీసులు పహారా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా పోలీసుల కంటబడిన వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. బొలెరో వాహనం (టీఎస్ 30 టిఏ 3009) లో ఒక ఆవు, 4 ఎద్దులు, 3 దూడలను ఓ వ్యక్తి ఏ అనుమతులు లేకుండా పశువుల్ని తరలిస్తున్నట్లు చెప్పారు. పశువుల్ని తరలించే వ్యక్తి మొండి గౌరెల్లికి చెందిన డ్రైవర్ ఎట్టి అనిల్ (25) గా గుర్తించామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా పశువుల్ని తరలిస్తున్నాడని వాహనాన్ని పశువుల్ని స్వాధీనం చేసుకుని వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

# ఢిల్లీ నుండి శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న భారత క్రికెటర్ తిలక్ వర్మ

### శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన అభిమానులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న తిలక్ వర్మ కు కుటుంబ సభ్యులు కోచ్ తోటి స్నేహితులు భారీ గజమాలతో ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. క్రికెటర్ తిలక్ వర్మను చూసేందుకు వందల సంఖ్యలో అభిమానులు శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు కాసేపు అభిమానులకు పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. శంషాబాద్ విమానాశ్రయం నుండి భారీ కాన్వాయ్ తో అభిమానులకు అభివాదం చేసుకుంటూ హైదరాబాదులోని తన ఇంటికి క్రికెటర్ తిలక్ వర్మ బయలుదేరి వెళ్లారు.

# ఎమ్మెల్యే టిఆర్ఆర్ నివాసంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి నివాసంలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే టిఆర్ఆర్ సతీమణి టి. ఉమారామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మల పేర్చి మహిళలు ఆట, పాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ దంపతులు గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదిగా ఈ పండుగలో తెలంగాణ సాంప్రదాయం, ఆచారాలు, ఆత్మీయత ప్రతిబింబిస్తాయని తెలిపారు.

# బతుకమ్మ వేడుకలకు హాజరైన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### - అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు
### - గాయత్రి నగర్ లో ఘనంగా వేడుకలు



**ఎల్బీనగర్,ప్రజా జ్యోతి ప్రతినిధి** సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ వేడుకల్లో చివరి రోజు జరిగే సద్దుల బతుకమ్మ సంబురాలు గాయత్రి కాలనీలలో వాడవాడలా సోమవారం అంబరాన్నంటాయి. ఎంగిలిపూల బతుకమ్మతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలనుమొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో జరుపుకున్న ఆడపడుచులు తొమ్మిదో రోజ సద్దులబతుకమ్మతో ముగిసాయి. ఈ సందర్భంగా మహిళలు కొత్త దుస్తులు ధరించి సాంప్రదాయ దుస్తులతో తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి ఆలయాలు, ప్రధాన కూడళ్ల సమీపంలో ఒకచోట ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. అనంతరం సమీప చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు. గాయత్రి నగర్ లోని ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా విభాగ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు ఇక్కడ ప్రతిరోజు మహిళలు ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. చివరి రోజు కాలనీ మహిళలు సద్దుల బతుకమ్మలతో తరలి వచ్చి ఆటపాటలతో వేడుకలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అసోసియేషన్ వారు తదితరులు పాల్గొన్నారు



# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

### -రాక్ టౌన్ కాలనీ, ఏసీఈ రత్న అపార్ట్మెంట్ లో ఘనంగా వేడుకలు



**ఎల్బీనగర్,ప్రజా జ్యోతి ప్రతినిధి** సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ వేడుకల్లో చివరి రోజు జరిగే సద్దుల బతుకమ్మ సంబురాలు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వాడవాడలా సోమవారం అంబరాన్నంటాయి. ఎంగిలిపూల బతుకమ్మతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలను మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో జరుపుకున్న ఆడపడుచులు తొమ్మిదో రోజ సద్దులబతుకమ్మతో ముగిసాయి. ఈ సందర్భంగా మహిళలు కొత్త దుస్తులు ధరించి సాంప్రదాయ దుస్తులతో తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి ఆలయాలు, ప్రధాన కూడళ్ల సమీపంలో ఒకచోట ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. అనంతరం సమీప చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు. రాక్ టౌన్ కాలనీ రెసిడెన్సీ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు ఇక్కడ ప్రతిరోజు మహిళలు ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. చివరి రోజు కాలనీ మహిళలు సద్దుల బతుకమ్మలతో తరలి వచ్చి ఆటపాటలతో వేడుకలు జరుపుతున్నారు. సొసైటీ అధ్యక్షుడు ఎర్ర వినోద్, ప్రధాన కార్యదర్శి ఎన్. జైపాల్ రెడ్డిల పర్యవేక్షణలో ఈ బతుకమ్మ వేడుకలు ఘనంగా,ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు బతుకమ్మలతో వచ్చిన మహిళా మణులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా స్థానిక కాలనీలోని ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ లో కూడా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి మహిళలు బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అపార్ట్మెంట్ లోని మహిళలందరు తమ తమ బతుకమ్మలతో ఆటపాటతో వేడుకలు జరుపుకున్నారు. అపార్ట్మెంట్ అసోసయేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, కోశాధికారి ఏ. రవీందర్ రెడ్డిల పర్యవేక్షణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.

# బాలానగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడిన మహిళలు
### ఆటపాటలతో మహిళలను ఉత్తేజపరిచిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

**బాలానగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్, బాలానగర్ డివిజన్ రాజు కాలనీ దుర్గామాత టెంపుల్ సమీపంలో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సద్దుల బతుకమ్మ వేడుకలలో మహిళలతో ఆటపాట కల్పి మహిళలను మరింత ఉత్తేజపరిచారు. అనంతరం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో%ౌ%అంటూ స్త్రీలు సమూహాలుగా పాడిన పాటలతో వీధులన్నీ మారుమోగాయని అన్నారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు కూడళ్లకు తీసుకువచ్చి గుంపులుగా చేరి పాటలతో, ఆటలతో హోరెత్తించారని, ఆడపిల్లల నుంచి పెద్దవారిదాకా అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను జాతర వాతావరణంలో కొనసాగించారని అన్నారు. చప్పట్లు చరుస్తూ పాటకు తగ్గట్టే ఆటలాడుతూ, పూల వర్షం కురిపించినట్లుగా ఆనందం పంచుకున్నారు. ప్రతి ఇంటి మహిళలు తమ ఇళ్లలో తయారు చేసిన బతుకమ్మలను రంగుల పూలతో అలంకరించి తీసుకువచ్చారు. పూల సువాసన, పాటల రాగాలు, చప్పట్ల శబ్దాలతో ప్రాంతమంతా ఉత్సవమయ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు ఒకే తీరులో వలయంగా కూర్చుని ఆటలాడటం, పాటలు పాడటం చూసి చిన్నారులు కూడా ఉత్సాహంతో పాల్గొన్నారని అన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఒకరితో ఒకరు శుభాకాంక్షలు పంచుకున్నారు. అంతా పూల వర్ణాలతో మెరిసిపోతూ సద్దుల బతుకమ్మ జాతర ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సద్దుల బతుకమ్మ వేడుకను విజయవంతం చేశారు.



# బషీరాబాద్ మండలంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జిల్లా సమైక్య అధ్యక్షురాలు మాజీఎంపీపీ ఏపిఎం



**బషీరాబాద్ సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలంలో సమైక్య భవనం ముందు సోమవారం రోజు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి,బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి, మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, ఏపిఎం పద్మారావు, సూపర్డెంట్ విజయ్ కుమార్, పాల్గొనడం జరిగింది.తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ సంబరాలు బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాల నుంచి ఏవోలు డ్వాక్రా మహిళలు తీరోక పూలతో బతుకమ్మలు తయారుచేసుకొని కార్యాలయానికి వచ్చారు. కార్యాలయం ముందు ఉంచి ప్రత్యేక పూజ నిర్వహించి వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు బతుకమ్మలు మధ్యన పెట్టి చుట్టూ మాజీ ఎంపీపీ, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, సూపరిండెంట్ విజయ్ కుమారి, ఏపీఎం సీసీలు, ఏవోలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన డ్వాక్రా మహిళలు బతుకమ్మ ఆట పాటలు నృత్యాలతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు బతుకమ్మకు సంబంధించిన అనుబావుల గురించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంలో సమైక్య జిల్లా అధ్యక్షురాలు, మాజీఎంపీపీ మాట్లాడుతూ బతుకమ్మ కేవలం పువ్వుల పండుగ మాత్రమే కాదు మహిళా శక్తికి సామాజిక ఐక్యతకు సృజనాత్మకతకు అద్దం పడుతుందని దసరా స్ఫూర్తితో ముడిపడి ఉన్న ఈ వేడుక ఉత్సవాన్ని విజయాన్ని సూచిస్తుందని అన్నారు. ఏవోలు డ్వాక్రా మహిళలు సీసీలు ఇంత ఘనంగా బతుకమ్మ పండుగను మన సాంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్లడం గర్వంగా ఉందని అన్నారు. బతుకమ్మను తీరోక పూలతో అందంగా తయారుచేసి తీసుకొచ్చిన బషీరాబాద్ మండల కేంద్ర వారికి మొదటి బహుమతి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారికి కూడా బహుమతులు అందించిన మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి సూపర్డెంట్ విజయ్ కుమార్, ఏపీఎంపద్మారావు. ఈ కార్యక్రమంలో సమైక్య సిబ్బంది కృష్ణ, సేవ్య నాయక్, అంబయ్య, భీమ్య నాయక్,జగదీష్, కవిత,నరసమ్మ, సుల్తానా, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఏవోలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం కేసులను వెనక్కి తీసుకోవాలి



**-ప్రీప్రైమరీ పీఎం శ్రీ విద్య అంగన్వాడీలకే కేటాయించాలి**
**-రాష్ట్రప్రభుత్వంపై వ్యతిరేకత పెంచే విధంగా పోలీసుల తీరు**
**-అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి జయలక్ష్మి**

**కొడంగల్ సెప్టెంబర్ 29 ప్రజాశక్తి న్యూస్ :** అంగన్వాడి హక్కుల కోసం ఉద్యమిస్తుంటే అక్రమ అరెస్టు చేసి కేసులు బనయించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు, సోమవారం కోడంగల్ లోని ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ సమస్యలపై ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్య తీసుకురావడంతో అంగన్వాడీల ఉద్యోగాలు పోతాయని తోటి కార్మికులు వస్తున్నారని ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని మిగతా డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో మంత్రుల ఇండ్ల ముట్టడి పిలుపులో భాగంగా సీఎం ఇంటిని ముట్టడించామన్నారు, నిరసన తెలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటికి వెళుతుంటే పోలీసులు మధ్యలోనే అడ్డుకొని మహిళలు అని చూడకుండా మగ పోలీసులు ఎక్కడపడితే అక్కడ చేతులు వేసి చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా మాకు న్యాయం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కేసులు నమోదు చేసిందన్నారు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, సిఐటియు నాయకురాలు నర్సమ్మ, సిఐటియు నారాయణపేట జిల్లా కార్యదర్శి బలరాం లపై కేసులు నమోదు చేశారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు, ఒకవైపు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూనే మహిళలను పండగ జరుపుకోకుండా కేసులు నమోదు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు, ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టడం సరైంది కాదన్నారు, గత బిఆర్ ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం నియంతల వ్యవహరిస్తుందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి మా సమస్యలు వెళితే పరిష్కారమైతాయని ఆశతో నిరసనకు పిలుపునిస్తే సమస్యలు పరిష్కరించకపోగా కేసును నమోదు చేయడం హే యమైన చర్య అన్నారు, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకత పెంచే విధంగా పోలీసుల తీరు ఉందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వెంటనే కేసులను కొట్టివేయాలన్నారు, ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్య అంగన్వాడీలకే కేటాయించాలన్నారు, ఇంగ్లీష్ మీడియం అంగన్వాడీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం ముందు పెట్టిన 18 డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు, అంగన్వాడీలు ఆవేదనతో కన్నీరు మునీరు అవుతున్నారని ప్రభుత్వం వెంటనే దృష్టిసరించి సమస్యలు పరిష్కరించాలన్నారు, ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను తగ్గించుకోవాలంటే అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలన్నారు, అంగన్వాడీలపై నిర్బంధం ప్రయోగించాలని చూస్తే పోరాటాలను ప్రభుత్వానికి ఆపడం చేతకాదన్నారు, ప్రభుత్వ విధానం మారకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో అంగన్వాడీల ఓట్లు ఎన్నికలపై ప్రభావం పడుతుందన్నారు, రెండు సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం వ్యతిరేకత పెంచుకునే విధంగా కాకుండా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చుకునే విధంగా చూసుకోవాలన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య. సిఐటియు నాయకురాలు నర్సమ్మ. సిఐటియు నారాయణపేట జిల్లా కార్యదర్శి బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**యాలాల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**యాలలల మండల పరిధిలోని యలల గ్రామంలో మాజీజెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుర్గామాత దగ్గర ఘనంగా బతుకమ్మ సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ దుర్గ మాత దగ్గర బతుకమ్మ సంబరాలను మహిళలు అంబరాన్ని అంటిన సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్రల సులోచన వారి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు అదేవిధంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

# సొసైటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న చైర్మన్ అల్లాపురం వెంకట్ రాంరెడ్డి



**బషీరాబాద్ సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి** నావంద్గి సొసైటీ కార్యాలయంలో సోమవారం రోజు సర్వసభ్య సమావేశం సొసైటీ చైర్మన్ అల్లాపురం వెంకట్ రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో సొసైటీ చైర్మన్ వెంకటరాంమిరెడ్డి మాట్లాడుతూ సొసైటీ కి సంబంధించిన 2025 ఆర్థిక లావాదేవులు, జమ ఖర్చులను క్రాప్ లోన్, గోల్డ్ లోన్, ఎల్టి లోన్, డిపాజిట్, గోదం నిర్మాణం యంత్రాల ఖర్చు, లావాదేవుల గురించి చదివి వినిపించడం జరిగింది. పంట నష్టం గురించి సొసైటీ ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురవడంతో బషీరాబాద్ మండలంలో పత్తి, కంది, మినుము మొక్కజొన్న, వర్షాకాల పంటం మొత్తం దెబ్బ తినడంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా పంట దిగుబడి వచ్చేటట్లు లేదు కాబట్టి నావంద్గి సొసైటీ ద్వారా ప్రభుత్వానికి పంట నష్టం ఇవ్వాలని సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, హనుమంత్ రెడ్డి, గోపాల్, గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి,సీఈఓ వెంకటయ్య,బ్యాంక్ సిబ్బంది బందెప్ప, ఫారుక్, వెంకటయ్య నరేష్, తుకారం, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ హెల్త్ హర్ట్ విజయ వంతం

**-ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవ వేడుకలు**
**-నిత్య వ్యాయామం ఆరోగ్య ప్రధాయిని**
**-సాయి తరుణ్ హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ జయప్రసాద్**



**తాండూరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి: –** ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజు సతరణ హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ జయప్రసాద్ ఆధ్వర్యంలో రన్ ఫర్ హెల్త్ హర్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తాండూరు పట్టణం అంబేద్కర్ చౌక్ నుండి సాయి తరుణ్ హాస్పిటల్ వరకు సాగిన రన్ ఫర్ హెల్త్ కార్యక్రమం విజయవంతమైందన్నారు. నిత్యం వ్యాయమం చేయడంతో ఎలాంటి ఆంోగ్య సమస్యలు రావని గుర్తు చేశారు. అలాగే వ్యాయమాలు చేయడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు కూడా తీసుకోవాలిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సులను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు డాక్టర్లు,యువజాగ్రతి ప్రతినిధి పర్యాద రామకృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణు బసప్ప, వేణు మాధవ్, విశ్వనాథరెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు నాగారణ మల్లేషం, మాజి కౌన్సిలర్ సాంబూర్ సామశేఖర్, తదితరులు ఉన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో చీరలు పంపిణీ చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్:



**కొడంగల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ ::** కోడంగల్ పురపాలిక కేంద్రంలో సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతోందని సభ్యులు తెలిపారు. కొడంగల్ పురపాలిక తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ , ఆర్ జగదీశ్వర్ రెడ్డి దేశ్ముఖ ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కోట్రికే లక్ష్మీనారాయణ గుప్తా తదితర సభ్యులతో కలిసి అంగన్వాడీ టీచర్లు స్వీపర్లు ఆయాలకు వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వారందరికీ చీరలను బహుమతిగా అందజేశారు. చీరలు అందుకున్న అంగన్వాడి టీచర్లు ఆయాలు స్వీపర్లు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మా సొంత అన్నయ్య లాగా అమ్మవారి ఉత్సవాల్లో మా అందరికీ చీరలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని అమ్మవారి కృప ఎల్లవేళలా వారిపై వారి కుటుంబ సభ్యులపై ఉండాలని మనస్పూర్తిగా ఆశీర్వదిస్తున్నామని వారందరూ తెలిపారు . కార్యక్రమంలో అచ్చు కట్ల శ్రీకాంత్ , మాఫీ వెంకట్ , ప్రవీణ్ , తదితర సనాతన ధర్మ పరిరక్షణ సమితి తదితరులు పాల్గొన్నారు.

## రైతులుసహకార సంఘం స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు సకాలంలో చెల్లించాలి

**- మోమిన్ పేట సహకార సంఘం వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి**



**.మోమిన్ పేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి )**రైతులు సహకార సంఘంలో తీసుకున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని మోమిన్ పేట సహకార సంఘం వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి అన్నారు.. సోమవారం మోమిన్ పేట ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుదేశించి ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల కిందట ఎనిమిది కోట్ల రుణాలు ఇచ్చిన బ్యాంకును 31 కోట్లరుణాలను రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు మిగతా అన్ని బ్యాంకుల కంటే సహకార సంఘం బ్యాంకు రైతులకు అన్ని విధాలుగా సహకరిస్తూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా పంట రుణాలను వేరే బ్యాంకులో ఒక ఎకరాకు 56వేలు ఇస్తే సహకార సంఘం బ్యాంకులో లక్ష రూపాయలు రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రాథమిక సహకార సంఘం గతంలో కంటే అనేక విధాలుగా మార్పు చెందిందని రైతుల అభివృద్ధి తమ లక్ష్యంగా పాలకవర్గం సిబ్బంది పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల కోసం ఆధార్ సెంటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సహకార సంఘంలో పంటలు రుణాలు తీసుకున్న రైతులు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి స్వల్పకాలిక రుణాలను రెన్యువల్ చేసుకొని రెగ్యులర్గా ఉండాలని అన్నారు. వేరే బ్యాంకులో కేవలము పంట రుణాలు మాత్రమే ఇస్తారు, కానీ సహకార సంఘంలో, రైతులకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలను కూడా పొందడం జరుగుతుంది అన్నారు. సంఘ అభివృద్ధికి సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు పాపిరెడ్డి, బుచ్చిరెడ్డి సామెల్ ,లకం గారి,జయమ్మ.

# ఎన్నికల బరిలో సర్పంచ్ అభ్యర్థులు,

**- అయోమయంతో పాటు, ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి...!**

**మారిన రాజకీయ సమీకరణాలతో ఉత్కంఠ...!**




**ధారూర్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)**ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికీ,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం,రాజకీయ అనిశ్చితితో అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవైపు ఎన్నికల్లో గెలుపు కోసం లక్షలు ఖర్చు చేయాల్సిన అనివార్యత, మరోవైపు మారిన రాజకీయ సమీకరణాలు అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

**- ఎన్నికల ఖర్చు భారం,ఆస్తులు అమ్ముకునే పరిస్థితి..!**

స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగనప్పటికీ, గ్రామంలోని ప్రతిష్ట,పార్టీల మద్దతు కోసం అభ్యర్థులు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది.నియోజకవర్గ స్థాయిలో అధికారికంగా ప్రచారం చేయకపోయినా, సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాల్లో ఖర్చు తడిసి మోపెడవుతోందని ఆందోళనకు గురవుతున్నారు.

**- ఆర్థిక భారం,**

నిరుపేద,మధ్య తరగతి వర్గాల నుంచి పోటీ చేయాలనుకుంటున్న వారికి ఇంత భారీ ఖర్చు భరించడం కష్టంగా మారింది.కొందరు అభ్యర్థులు ఎన్నికల కోసం అప్పులు చేయడమే కాకుండా,భూములు, ఆస్తులు అమ్ముకుని ఎన్నికల బరిలోకి దిగాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. ఎన్నికల్లో గెలిస్తేనే పెట్టుబడి తిరిగి వస్తుందన్న ఆశతో ఈ రిస్క్ చేస్తున్నారు. తీసుకుంటున్నారు.

**- అధికార పార్టీపై నమ్మకం సన్నగిల్లిందా...?**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు,ఇతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో గ్రామ స్థాయిలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం తగ్గిందనే ప్రచారం జోరుగా సాగుతోంది.స్థానిక సమస్యల పరిష్కారంలో జాప్యం,కొన్నిచోట్ల నిధుల విడుదలలో ఆలస్యం వంటి అంశాలు అధికార పార్టీ మద్దతుతో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులను కలవరపెడుతున్నాయి.

**- బీఆర్ఎస్ పుంజుకునే అవకాశం...?**

మరోవైపు,అధికారంలో ఉన్నప్పుడు ప్రజాదరణ కోల్పోయినప్పటికీ,ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి గ్రామాల్లో పట్టు, బలమైన కేడర్ ఉండటం అభ్యర్థులకు సానుకూలంగా మారింది.కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత, పథకాల గురించి ప్రజలు చర్చించుకోవడం వంటి అంశాలు బీఆర్ఎస్ మద్దతుదారులకు కొంత బలాన్ని ఇస్తున్నాయి.

**- బీజేపీ పాత్ర,**

అయితే,ఈ ఎన్నికలు కేవలం కాంగ్రెస్–బీఆర్ఎస్‌ల మధ్యనే కాకుండా,జాతీయ స్థాయిలో బలపడుతున్న బీజేపీ కూడా కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల్లో తన ప్రభావం చూపించే అవకాశం ఉంది.కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం,జాతీయ నాయకత్వంపై నమ్మకంతో బీజేపీ మద్దతుదారులు బరిలోకి దిగడానికి సిద్ధమవుతున్నారు.

మొత్తంమీద,సర్పంచ్ ఎన్నికల్లో కేవలం గెలుపోటములే కాకుండా, అభ్యర్థుల వ్యక్తిగత ఆర్థిక స్థోమత,గ్రామంలోని రాజకీయ సమీకరణాలు, ప్రజల్లో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత ఈ మూడూ కీలకంగా మారాయి.భారీగా ఖర్చు చేసి గెలిచేందుకు సిద్ధమైన అభ్యర్థులు,ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయోనని అంతర్గతంగా తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



# ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**- ఉత్సవాల్లో భాగంగా కన్యాపూజ, కుంకుమార్చన**





**కొడంగల్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్** శ్రీ సోమవంశ క్షత్రియ యువజన సమాజం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు అయిన ఈరోజు దేవి మండపంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమము, 10 సంవత్సరాలలోపు వయస్సు గల ఆడపిల్లలకు కన్యాపూజ మరియు అన్నదానము నిర్వహించడం జరిగింద ని కమిటీ సభ్యులు తెలిపారు , అన్నదాన కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ జగదీశ్వర్ రెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులు శ్రీ నందారం ప్రశాంత్ గుప్తా, మిఠాయి రాజేందర్ ,కోట్రికే లక్ష్మీనారాయణగుప్త రామ్ రెడ్డి, బస్వరాజు అడ్వకేట్, మురళీమోహన్ నామాజీ, డా. అనుదీప్, రమేష్ రెడ్డి, హిందు వాహిని రాకేష్, బసవరాజ్ పాటిల్, వీరన్న, రవీందర్ నాయక్ తదితరులతో కలిసి అమ్మవారి ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం %ూాఖ% దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ తరపున శాలువాలతో ఘనంగా సన్మానించి, అమ్మవారి ప్రసాదాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ూాఖ% సమాజ్ పెద్దలు రంగాపూర్ నర్సింగ్ రావు, డా. హీరాలల్, మల్లికార్జున్, మోహన్, బసుదే సతీష్ కుమార్,లోంటే మధుసూదన్ రావు మరియు %ూాఖ% సమాజ్ బంధుమిత్రులందరూ పాల్గొనడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.

## బ్రిడ్జి పనులకు నడుం బిగించిన బ్రదర్స్,

**ధారూర్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)**గత నాలుగు ఐదు రోజులు కురిసిన భారీ వర్షానికి కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు తాత్కాలిక వంతెన వరద నీరుకు కొట్టుకపోగా అధికారులు స్పందిస్తారో స్పందించరో అని నాగసముందర్ గ్రామానికి చెందిన వికారాబాద్ నియోజకవర్గ %శీ% మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ లాల్ అహ్మద్. హైదరాబాద్ లోని కూకట్ పల్లి పాతేనగర్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ సలావుద్దీన్,ఇరువురు అన్నదమ్ములు. గత నాలుగైదు రోజులుగా ఏ ఒక్క అధికారి స్పందించకపోవడంతో ఇద్దరు బ్రదర్స్ రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఏలాగైనా రాకపోకలు పునరుద్ధరించాలని భావించిన బ్రదర్స్ ఎంత ఖర్చైనా భరించి రాకపోకలు పునరుద్ధరించాలని భావించి జెసిబి ట్రాక్టర్లు కోట్ పల్లి అలుగు వద్దకు పంపించగా సమాచారం అందుకున్న ఆర్. అండ్. బి అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని ఆర్అండ్. బి శాఖ తరపున మేము పనులు నిర్వహిని ్తామని తెలుపగా వెనకకు తగ్గారు. పని ఏదైనా తగ్గేదే లేదు. అనే విధంగా అన్నదమ్ములు ఎప్పుడు గ్రామ ప్రజల శ్రేయస్సు కోరుకుంటారు. దీనికిగాను గ్రామ ప్రజలు ఇరువురి బ్రదర్స్ ను అభినందిస్తున్నారు. – బ్రిడ్జి పనులను పరిశీలించిన ఆర్. అండ్. బి ఈఈ శ్రీధర్ రెడ్డి,డిఈ శ్రావణ్ కుమార్,ఏఈఇ,సమ్మి,రిషి, పరిశీలించారు.



